www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 31 జులై 2023
5
చిత్తూరు

తిరుమలలో రద్దీ సాధారణం

శ్రీవారి దర్శనానికి 18గంటలు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శనానికి భక్తులు రద్దీ సాధారణంగా ఉంది. ఆదివారం దర్శనానికి సుమారు 18 గంటల సమయం పడుతుందని టిటిడి అధికారులు తెలిపారు. 23 కంపార్ట్‌మెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. శనివారం స్వామివారిని 63,932 మంది భక్తులు దర్శించుకోగా 25,862 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.4.13 కోట్లు వచ్చిందని తెలిపారు.

కడప ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకోవాలి

నేడు కలెక్టరేట్ ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాయలసీమ జిల్లాల్లోని నిరుద్యోగులకు ఉపాధికి ఉపయోగపడే కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వ రంగంలో స్థాపన సాంకేతికంగా, ఆర్థికంగా లాభదాయకం కాదని జులై 25న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోకసభలో ప్రకటించడం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయడమే. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సెయిల్ సాధ్యాసాధ్యాల నివేదికను ఉటంకిస్తూ సదరు మంత్రి ప్రకటన ఏపీ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించినప్పటికీ కడపలో స్టీల్‌ప్లాంటును కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని రాజకీయాలను పక్కనపెట్టి మోడీ ప్రభుత్వ మెడను వంచాలి.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఏడాది ఫిబ్రవరి 14న కడపజిల్లా సున్నపురాళ్లపల్లెలో రెండోసారి శంకుస్థాపన చేశారు. 2019 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు భారీ మెజారిటీని అందించినందుకు ప్రజలకు కతజ్ఞతగా కడపలో ఉక్కు ఫ్యాక్టరీ వచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మెడను వంచుతానని వీరసపథం చేశారు. రాష్ట్రం నుంచి వైఎస్ఎస్ ఆర్‌సిపికి 23 మంది ఎంపీలను ఇచ్చినా కేంద్రప్రభుత్వ మంత్రి ప్రకటనపై ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం చాలా దారుణం. ముఖ్యమంత్రి కూడా కేంద్ర ప్రభుత్వంపై మాట్లాడక పోవడం సిగ్గుచేటు. మంత్రి ప్రకటన పై బిజెపి, టిడిపి, వైఎస్ఆర్‌సిపిలు మౌనంగా ఉండిపోయాయి.

రాష్ట్రంలో బిజెపి బలంత చెప్పుకోదగ్గగా లేనందువల్లనే కేంద్ర ప్రభుత్వానికి కడప ఉక్కుపై ఆసక్తి లేదు. కేంద్ర ప్రభుత్వ సహకారం లేకుండా స్టీల్‌ప్లాంట్ సాధ్యం కాదు. కడపజిల్లాలో ఉక్కు కర్మాగారం అనేది 2007 జూలైలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి క్యాపిటల్ మైన్స్‌లైసెన్స్ కలిగిన ప్రైవేట్ కంపెనీ అయిన బ్రహ్మణి స్టీల్స్‌కు పునాది వేశారు. అప్పటునుండి పాలకపక్షాలు రాష్ట్ర ప్రజలను ఊరిస్తూనే ఉన్నాయి. ప్రమోటర్‌గా అప్పుడు కర్ణాటక బిజెపి ఎంఎల్‌ఏ గాలి జనార్ధన్‌రెడ్డి వున్నారు. దాదాపు పదివేల ఎకరాల భూమిని రాష్ట్రప్రభుత్వం సేకరించింది. పది వేలమందికి ప్రత్యక్ష ఉపాధి, లక్ష మందికి పరోక్ష ప్రయోజనం కల్పిస్తామని వైఎస్ రాజశేఖర రెడ్డి హామీ ఇచ్చారు.

2014లో తెలంగాణాను ఏర్పాటు చేయాలని అప్పటి యూపిఏ ప్రభుత్వం నిర్ణయించినప్పుడు అనేక హామీలు ఇచ్చి రాష్ట్ర విభజనను వ్యతిరేకిస్తున్న ఆంధ్రప్రజలను మభ్యపెట్టడానికి భావించింది. కడపలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు ప్రధానమంత్రి మోడీ రాకతో ప్రాధాన్యతలు మారాయి. ఇది ఆచరణ సాధ్యం కాదని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటును నిలిపివేసింది. 2014లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఏన్‌డిఏతో తెగతెంపులు చేసుకున్న తర్వాత 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు 2018 డిసెంబరు 27న కంబాలదిన్నే గ్రామంలో ఉక్కు కార్మాగారానికి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. అయితే 2019 ఎన్నికల్లో కడప జిల్లాలోని అన్నీ అసెంబ్లీ స్థానాల్లో వైఎస్ఆర్‌సిపి చేతిలో టిడిపి అభ్యర్థులు ఓడిపోయారు.

2019లో రాష్ట్రంలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలు గెలుచుకున్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా భాద్యతలు తీసుకున్న తర్వాత 2019 డిసెంబరులో కడప జిల్లాలోని మరొక ఊర్లో ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత నాలుగేళ్ళలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీ సంగతిని మర్చిపోయింది. ఈ ఏడాది 2023 ఫిబ్రవరి 14న కడప ఉక్కు ఫ్యాక్టరీకి రెండోసారి పునాది వేశారు. ప్రైవేట్ కంపెనీ అయిన జిందాల్ ఉక్కు వారు కడపలో ఉక్కుకు శంకుస్థాపన చేసి ఐదు నెలలు కావస్తున్నా సైట్‌లో పెద్దగా కార్యాచరణ లేకపోవడంతో 2024 ఎన్నికలను దష్టిలో ఉంచుకుని జగన్ పునాది రాయిని మరోసారి వేశారు. కడప ఉక్కు కర్మగారానికి శంకుస్థాపన చేయడం గత రెండు దశాబ్దాలల్లో ఇది నాలుగోసారి.

రాష్ట్రాభివద్ధికి అత్యంత కీలకమైన విభజన హామీల అమలులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న టక్కు టమారీ చేష్టలను మరోసారి మన రాష్ట్రప్రజలు గమనించారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపి, వైఎస్ఆర్‌సిపి, టిడిపి, జనసేనలు మన రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని భావిస్తే తమ అవకాశం ముసుగులు తీసివేసి కడప ఉక్కు ఫ్యాక్టరీని సాధించే లక్ష్యంగా కేంద్రప్రభుత్వాన్ని నిలదీయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. చైతన్య, సురేద్రన్‌లు పిలుపునిచ్చారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ కాపాడుకొనేందుకు జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం తలపెట్టిన ఆందోళనలో జిల్లా వ్యాప్తంగా పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్త్రీ జాతి స్వతంత్రాన్ని పరిరక్షించండి

మహిళలపై జరుగుతున్న హింసను తీవ్రంగా వ్యతిరేకించాలి: ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి

వికోటలో..

ప్రజాశక్తి- వికోట: మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి స్త్రీజాతి స్వతంత్రాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో చేపట్టిన మహిళల పోరుయాత్ర జాతకు ప్రతిఒక్కరు చేయిచేయి కలిపి విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్రకార్యదర్శి రమాదేవి పిలుపునిచ్చారు. హింసపై మహిళల పోరుయాత్ర జాతాను ఆదివారం వీకోట అంబేద్కర్ సర్కిల్లో పెద్దఎత్తున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హింస లేని సమాజం కోసం జరుగుతున్న రాష్ట్ర యాత్రలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుత సమాజంలో స్త్రీజాతికి స్వతంత్రం ఎక్కడ వచ్చిందని ప్రశ్నించారు. మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టాలను కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను నడిరోడ్డుపై నగ్నంగా ఊరేగిస్తున్నా, నడిరోడ్డుపై వారిపై దాడులకు పాల్పడుతున్నా, స్పందించని సమాజాన్ని చూసి ప్రతి ఒక్కరు ఆందోళన చెందుతున్నా పాలకుల్లో చలనం రాకపోవడం విచారకరమన్నారు. స్త్రీలకు కల్పించిన రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకునే విధంగా పాలకులపై ఒత్తిడి తీసుకురావాలని అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలకు పిలుపునిచ్చారు. స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు పరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అత్యాచారాలకు పాల్పడే నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి కఠినశిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. స్త్రీల పట్ల హింస అస్లీలత అసమానతులను ప్రేరేపించే చలన చిత్రాలను, టీవీ సీరియల్స్‌తో పాటు ఇంటర్నెట్లపై నిషేధం విధించాలన్నారు. మద్యం, మత్తు పదార్థాల విక్రయాలపై కఠినఆంక్షలు విధించాలన్నారు. మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుకు ప్రత్యేకచర్యలు చేపట్టాలని అన్నారు. మహిళల పట్ల హింసను అరికట్టే లక్ష్యంతో చేపట్టిన యాత్రను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, మైనార్టీ సెల్ ఇనయతుల్లా ఖాన్, మండల సెక్రెటరీ అనిత, అంగన్వాడీ యూనియన్ నాయకులు శ్యామల, ఐద్వా జిల్లా కోకన్వీనర్ జీవిత, ఆశా యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, వ్యవకాసం నాయకులు ఓబుల్ రాజు, హమాలీస్ నేత అరుణ్, వీఆర్ఏ సంఘం నేత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మహిళా పోరుయాత్ర శనివారం రాత్రి జిల్లాలోని బైరెడ్డిపల్లికి చేరుకుంది. ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి వారికి స్వాగతం పలికారు. మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టి స్త్రీజాతి స్వతంత్రాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో చేపట్టిన మహిళల పోరుయాత్రను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి పిలుపునిచ్చారు.

పలమనేరు: ఐద్వా పోరుయాత్ర పలమనేరుకు ఆదివారం చేరుకుంది. ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి అధ్యక్షతన పట్టణంలో చర్చివద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో రెడ్డిపల్లిలో జరిగిన చందన అనే 19 ఏళ్ల అమ్మాయిని దళిత యువకున్ని పెళ్లి చేసుకుందన్న కారణంతో పోలీసుల సమక్షంలో ఒప్పించి ఇంటికి పిలిపించి పెట్రోల్ పోసి తగలబెట్టడం బూడిదను కర్ణాటక చెరువులో కలిపేస్తే చంద్రబాబు నాయుడు గాని జగన్ మోహన్ రెడ్డి గాని ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం దుర్మార్గమన్నారు. అంతకుమునుపు పట్టణంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి మహిళలపై హింస జరుగుతున్న తీరును వివరిస్తూ హింస లేని సమాజం కోసం మనమందరము ఐక్యమై పోరాటం సాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా కోకన్వీనర్ జీవిత, పట్టణ కార్యదర్శి జయంతి, నాయకులు ఓబుల్ రాజు, గిరిధర గుప్తా, ఈశ్వర్, గుర్రం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో..

చిత్తూరు అర్బన్: దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకీ మహిళపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండిస్తూ మహిళలను చైతన్యవంతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చేపట్టిన మహిళల పోరుయాత్ర ఆదివారం చిత్తూరుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలో ఎస్సీ, బిసి మహిళా హాస్టల్, సావిత్రమ్మ డిగ్రీ హాస్టల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఘటన ప్రపంచం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, కానీ దేశప్రధాని మాత్రం మౌనంగా ఉండడం దుర్మార్గమని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత, మైనార్టీ, ముస్లిం మహిళలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. కాలేజీల్లో, పనిప్రదేశాల్లో వేధింపులను నిరోధించేందుకు అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమానికి జిల్లా కార్యదర్శి భువనేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో హాస్టల్ వార్డెన్ కరుణ, సావిత్రమ్మ డిగ్రీ కళాశాల వసతి గహం నిర్వాహకురాలు సులోచన మహిళా సంఘం నాయకురాలు కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరులో..

బైరెడ్డిపల్లిలో..

చెత్త సేకరణకు కొత్త పద్ధతులు

ఆటోల ద్వారా తరలింపు.. పన్ను తప్పనిసరి

నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ లోకేష్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

స్వచ్ఛ సంకల్పలో భాగంగా ఇంటింటా చెత్తసేకరణలో కొత్త పద్ధతులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. ఇప్పటికే చెత్తసేకరణపై చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో రెండు వార్డుల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రజల నుండీ చెత్తసేకరణ పన్ను వసూలు చేస్తున్నారు. ఇందు కోసం ప్రతి వెయ్యి నివాసాలకు ఒక ఆటోను ఏర్పాటు చేయనున్నారు. ఇందు కోసం ప్రతివార్డులో సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో చెత్తసేకరణ ఆటోల్లో ఎక్కించేందుకు చేపట్టనున్నారు. పది వార్డులను కలిపి ఒకచోటు ఇంటింటా సేకరించిన చెత్తను ఆటోల ద్వారా కంపోస్టు యార్డుకు తరలించడం జరుగుతోంది. ప్రజల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతిరోజూ చెత్తను తరలించేలా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందుకోసం థర్డ్‌పార్టీ ఏజెన్సీ ద్వారా ఆటోలను ఏర్పాటు చేయడంతో పాటు ఆటోడ్రైవర్లను నియమించడం జరిగింది. ప్రభుత్వం నిర్ధేశించిన ప్రకారం యూజర్ ఛార్జీలు వసూలు చేయడం జరుగుతోంది. నగరపాలక సంస్థ పరిధిలో గుర్తించిన మురికివాడల్లో నెలకు రూ.30లు, మధ్య తరగతి నివశించే ప్రాంతాల్లో రూ.70లు, ధనిక కాలనీల్లో రూ.120 నుంచి రూ. 150 యూజర్ ఛార్జీల పేరిట వసూలు చేస్తున్నారు. కళ్యాణ మండపాలు, పంక్షన్‌హాల్, హోటల్స్ నుండీ రూ.150 నుండీ 250లవరకు వసూలు చేయడం జరుగుతోంది. ప్రతినెలా సచివాయాల్లోని వాలంటీర్లు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ప్రత్యేక బ్యాంకుఖాతాలో జమ చేయాల్సి ఉంటుందని నగర పాలక సంస్థ ఆరోగ్యఅధికారి డాక్టర్ లోకేష్ ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రజాశక్తి: చెత్తసేకరణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంహెచ్ఒ: జిల్లాలోని రెండు నగర పాలక, ఏడుపురపాలక సంస్థలో చెత్తసేకరణ కోసం కొత్తగా ఆటోల ద్వారా చెత్తను సేకరిచడం, వాటిని ఒక్క చోటకు చేర్చి కంపోస్టు యార్డుకు తరలించి తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్టును తయారు చేయడం జరుగుతోంది. ఇలా తయారు చేసిన వర్మీ కంపోస్టుకు మంచి గిరాకీ ఉంది.

ప్రజాశక్తి: చెత్తసేకరణ నిర్వహణ భాధ్యత ఎవరిది?

ఎంహెచ్ఒ: ఆటో డ్రైవర్, ఇంధనం, నిర్వహణ వంటి అంశాలన్నీ ప్రభుత్వం ఏజెన్సీలకు అప్పగించనుంది. ప్రతినెలా చెత్తసేకరణ డంపింగ్ యార్డులకు తరలించేందుకు అయ్యేఖర్చును మున్సిపాలిటీలే భరించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న చెత్తసేకరణ పద్ధతిలో మార్పులు తీసుకొచ్చి ఇంటింటా చెత్తసేకరణ చేపడితే చిత్తూరు నగర పాలక సంస్థలో పరిధిలో దాదాపు వార్డుకో ఆటోను ఏర్పాటు చేసినా 50ఆటోలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

ప్రజాశక్తి: పారిశుధ్యం మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎంహెచ్ఒ: నగరపాలక సంస్థ పరిధిలో పర్మినెంట్, కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు 400మంది ఉన్నారు. వీరితో పాటు పంపు ఆపరేటర్లు, విద్యుత్ సిబ్బంది పనిచేస్తున్నారు. చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతోంది. గ్రీనరీ పెంపు కోసం మొక్కలునాటే కార్యక్రమం చేపడుతున్నాం. కట్టమంచి, గంగినేని చెరువు గట్లపై వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చస్తున్నాం. గాంధీ సర్కిల్ ఆధునీకరించడం జరిగింది.

ప్రజాశక్తి: జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

ఎంహెచ్ఒ: జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ పారదర్శంగా నిర్వహిస్తున్నాం. దరఖాస్తు చేసుకున్న వెంటనే జారీ చేసేందుకు వీలైనంత తొరగా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రభుత్వం, ప్రయివేటు ఆసుపత్రుల్లో కాన్పులు జరిగిన వెంటనే దరఖాస్తులు చేసుకోవాలి. మరణాలకు సంబంధించి స్మశానంలో సర్టిఫికెట్లు పొందాలి. సచివాలయ సిబ్బందికి సమాచారం అందించాల్సి ఉంటుంది.

పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ప్రయోగం విజయవంతం

కక్ష్యలోకి చేరిన 7 సింగపూర్ ఉపగ్రహాలు

ఇది పూర్తిగా వాణిజ్య ప్రయోగం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట:

తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి ఇస్రో ఆదివారం మరో వాణిజ్య పరమైన రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. సరిగ్గా ఉదయం 6.31 నిమిషాలకు మొదటి ప్రయోగవేదికపై నుండి పిఎస్ఎల్వి సి-56 (పోలార్ సాటిలైట్ లాంచ్ వెహికల్) రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన డీఎస్-సార్ అనే ఉపగ్రహంతో పాటుగా మరో ఆరు నానో ఉపగ్రహాలను కూడా విజయవంతంగా కక్షలో నిలిపింది. సింగపూర్‌కు చెందిన వివిధ ప్రవేటు కంపెనీలకు సంబంధించిన నానో ఉపగ్రహాలలో వేలోక్స్- ఏఎం , ఆర్కేడ్, స్కూబీ - 2, న్యూలైన్, గాలాసియా-2, ఓఆర్బి-12 స్ట్రీడర్, ఈ ఆరు ఉపగ్రహాలను ప్రయోగించారు. పిఎస్ఎల్వి సిరీస్‌లో ఇది 58 వ ప్రయోగం. ఇప్పటివరకు 57 పిఎస్ఎల్వి రాకెట్లను ప్రయోగించడం జరిగింది. ఇస్రో ఇప్పటి దాకా 92రాకెట్లను షార్ నుండి ప్రయోగించింది. అలాగే 34 ఇతర దేశాలకు సంబందించిన 424 ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించడం జరిగింది. ఈ ప్రయోగ విజయంతో ఇస్రో ప్రయోగించిన విదేశాల ఉపగ్రహాల సంఖ్య 431కి



పెరిగింది. పిఎస్ఎల్వి సి-56 ద్వారా ప్రయోగించిన 7ఉపగ్రహాల బరువు 422 కిలోలు కాగా అందులో ప్రధానమైన డీఎస్ సార్ ఉపగ్రహం బరువు 352 కిలోలు ఉంటుంది. పిఎస్ఎల్వి సి-56 ప్రయోగం జరిగిన తరువాత 19.30 నిమిషాలకు మొదటి ఉపగ్రహం డిఎస్ సార్ ఉపగ్రహాన్ని కక్షలో నిలపడం జరిగింది. అనంతరం మరో నాలుగు నిమిషాల వ్యవధిలో మరో 6 నానో ఉపగ్రహాలను కూడా మరో 3:30 నిమిషాలకు కక్షలో నిలపడంతో ఈ ప్రయోగం పూర్తిస్థాయిలో విజయవంతం అయినట్లు ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రకటించారు. ఇలాంటి వాణిజ్య పరమైన ప్రయోగాల వల్ల భారత్‌కు మంచి ఆదాయం సమకూరే అవకాశాలు ఉన్నాయి. ఆర్థికంగా భారత్ బలపడానికి కూడా ఇలాంటి ప్రయోగాలు దోహదపడుతాయి.

క్రీడల్లో యువత రాణించాలి

ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి

మొదటి బహుమతి కైవసం చేసుకున్న స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో గత 20 రోజులుగా జరుగుతున్న పిఎల్ఆర్, వీఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం చివరిరోజు అట్టహాసంగా ముగిసింది. మొదటి బహుమతి రూ.2లక్షల రూపాయలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతి లక్షరూపాయలను ఇరువరం యువత దక్కించుకోగా, మూడవ బహుమతి రూ.50వేలను శంకరయ్యగుంట యువత దక్కించుకున్నారు. మ్యాచ్‌ఫైనల్ వరకు పాల్గొన్న క్రీడాకారులకు క్రికెట్ కిట్లను ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానంద రెడ్డి అందించారు. ఆయన మాట్లాడుతూ పిఎల్ఆర్, విఎన్ఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో చిత్తూరు నగరంలోని 125 టీములు పాల్గొనడం జరిగిందన్నారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయగా మిగిలిన వారికి కూడా క్రికెట్ కిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, యువతలో ఉత్సాహం నింపేందుకు ఆడదాం ఆంధ్ర.. కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఇందులో భాగంగా చిత్తూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు చిత్తూరు నుంచి 16 మందిని ఎంపిక చేసి పంపునున్నట్టు తెలిపారు. చిత్తూరు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు ఇందు, కోఆప్షన్ సభ్యులు అను, వేల్కూరు బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊహించిన దాని కంటే రెట్టింపు అభివృద్ధి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మున్సిపాలిటీలో గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఊహించిన దానికంటే రెట్టింపు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టమని రాష్ట్ర అటవీ భూగర్భ గనుల విద్యుత్ శాఖమంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. పుంగనూరు మున్సిపాలిటీలో వార్డుబాట 4వరోజు కార్యక్రమం 3, 4, 5, 6, 11, 12 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ హలీం బాష అధ్యక్షతన ఆదివారం మంత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. పుంగనూరు మున్సిపాలిటీలోని గత నాలుగు రోజులుగా 25 వార్డుల్లో వార్డుబాట పూర్తిచేశారు. ఈకార్యక్రమంలో రూ.7.90 లక్షలతో మంజూరైన సిసి రోడ్డుకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుంగనూరు పట్టణంలో నాలుగు రోజుల వార్డు బాటలో భాగంగా 25 వార్డుల్లో ఈ కార్యక్రమం పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో అక్కడక్కడా చిన్నపాటి సమస్యలు తెలియవచ్చాయని, వీటిని వెంటనే పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గత నాలుగున్నర ఏడాది కాలంలో పట్టణం రెట్టింపు వేగంగా అభివద్ధి చెందిందని, జాతీయ స్థాయిలో అవార్డులు కూడా అందుకుందని అన్నారు. రానున్న కాలంలో పట్టణంలో అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించి మరింత అభివద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు మున్సిపాలిటీ పరిధిలో పూర్తి సంతప్తి స్థాయిలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతున్నదని, ఇంకా ఎవరికైనా పథకాలు అందని పక్షంలో వారి అర్హతమేరకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, రాష్ట్ర జానపద కళల కార్పొరేషన్ ఛైర్మన్ కొండవీటి నాగభూషణం, పికెఎం ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ అమ్ము, వైస్‌ఛైర్మన్ నాగేంద్ర, లలితమ్మ, మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, తహశీల్దారు సీతారాం, పెద్దిరెడ్డి, జింకాచలపతి, ఎంఆర్‌సి రెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అరవిందో కంటి ఆసుపత్రి వైద్యులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

జైన్ సంఘం నేతృత్వంలో ఆదివారం స్థానిక జైన్ ప్రార్ధనా మందిరంలో నిర్వహించి కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి అరవిందో కంటి వైద్యనిపుణులు 177 మందికి కంటిపరీక్షలు నిర్వహించారు. ఇందులో 103 మందిని ఆపరేషన్స్‌కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జైన్ సంఘం ప్రతినిధి సుభాష్ జైన్ మాట్లాడుతూ ప్రతినెలా చివరి ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు భోజన, రవాణా, వసతి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో అప్పులే మిగిలాయి: మాజీ మంత్రి

మాజీమంత్రికి స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రజాశక్తి-వి.కోట: అనుభవం లేని పాలకులు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ప్రజలపై మోయలేని అప్పుల భారం మిగిల్చారని రాష్ట్ర మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలో కొనసాగుతున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా యాలకల్లు పంచాయతీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని ఎర్రినాగే పల్లి, తిమ్మరాజుపురం, కేపీ బండ, యాలకల్లు పంచాయతీ కేంద్రం, వైసీ బండపల్లి, సయ్యద్ నగర్, ఎంఎం కుంటలలో ఇంటింటికీ పర్యటించిన మాజీ మంత్రి ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తూ పథకాలకు తేదీలు ప్రకటించి ముఖ్యమంత్రి బటన్‌లు నొక్కడం మినహా, ప్రజలకు, లబ్ధిదారులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. మండలంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం, పాలకులు పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే ప్రజలకు అందించే పథకాలను, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేసే కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా యాలకల్లు పంచాయతీకి చెందిన పలువురు వైసీపీ నేతలు మాజీ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరగా, ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు రామచంద్ర నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రాంబాబు, నేతలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నిర్మాత షణ్ముగం యాదవ్

సీఎం జగన్‌ను కలిసిన షణ్ముగం యాదవ్

ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని పాలసముద్రం గ్రామానికి చెందిన శాసనసభ చిత్ర నిర్మాత షణ్ముగం ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం నిర్మాత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మీరు ప్రజలకు చేస్తున్న సేవలు, పాలసముద్రం మండలం అభివృద్ధికి ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చేస్తున్న అభివృద్ధి పనులు ఎనలేనివని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, పేద ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి మళ్లీ మీరే ముఖ్యమంత్రి కావాలని అన్నారు.

చెన్న మల్లయ్య తాత విగ్రహ ప్రతిష్ట

నూతన విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఎస్ నడింపల్లి పంచాయతీ కనకమంద గ్రామంలో చెన్న మల్లయ్య తాత, నవగ్రహాలు, నాగదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. నూతన విగ్రహ ప్రతిష్ట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మంత్రికి గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి చిత్రపటాలను గ్రామస్తులు బహుకరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

'కులాల మధ్య చిచ్చు పెట్టొద్దు'

విలేకరుల సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: కులాల మధ్య చిచ్చుపెట్టి మమ్మల్ని విభజించి రాజకీయం చేయొద్దని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామిని మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గొడుగు చింత పంచాయతీ టీడీపీ నాయకులు మాట్లాడారు. గత శుక్రవారం జరిగిన తిరుమలయ్యపల్లి పంచాయతీ గడపగడప కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముద్రాసి కులస్తులను కమ్మ సామాజిక వర్గం అనగ తొక్కుతున్నారని ఆరోపించడం మంచి పద్ధతి కాదని టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు తెలిపారు. మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మా గ్రామంలో కమ్మ సామాజిక వర్గం 30 ముత్రాసి కుటుంబాలు ఉన్నాయి. మా గ్రామంలో కులాల మధ్య ఎలాంటి సమస్యలు లేవన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి మధు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జయచంద్రరెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు, స్థానిక మాజీ ఎంపీటీసీ పి.మోహన్ మురళి, మాజీ సర్పంచ్ భాస్కర్ నాయుడు, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ కళలను ఆదరించాలి

ప్రశంసాపత్రాలతో జానపద కళాకారులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: జానపద కళాకారులను ఆదరించాలని రాష్ట్ర జానపద కళాకారుల సంఘ ప్రధాన కార్యదర్శి బంగారు మురళి అన్నారు. ఆదివారం మండలంలోని నలగంపల్లి గ్రామంలో కళాతరాన్ని నిర్వహించిన జానపద కళల పోటీల్లో నలగంపల్లి గ్రామంలో కోలాటాలు మహిళా గ్రూపు సభ్యులకు మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ గ్రామీణ కలలు అంతరించిపోతున్న సందర్భంలో గ్రామంలో ప్రాచీన కళలను అలవర్చుకుంటున్నారని, ప్రస్తుతం ఉన్న సాంకేతికతలో ప్రాచీన కళలను గుర్తించడం హర్షించదగ్గ విషయమన్నారు. అన్ని గ్రామీణ కళల్లో పాల్గొనాలని చెక్కభజన కోలాటాలు, పండరి భజన గ్రూపులుగా ఏర్పడి మన పరిసరాల్లోని ఆలయాల్లో ప్రదర్శనలకు వెళ్లాలన్నారు. అనంతరం కళాకారులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాతరంగని సంఘ వ్యవస్థాపకులు రాజేష్ బాబు, జిల్లా కోఆర్డినేటర్ మస్తాన్, జిల్లా కళాకారుల సంఘం సభ్యులు సుందర్ రాజ్, గ్రామస్తులు ప్రభు నాయుడు, లోకేష్, శంకర్ నాయుడు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా మహాభారత ఉత్సవాలు

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండలంలోని చిలమాకులపల్లి గ్రామంలో శ్రీ కృష్ణ ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయం వద్ద 63వ మహాభారత మహోత్సవంలో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా బోయలపల్లి పుంగనూరు లోకేష్ రాజు వ్యవహరించారు. భీముడు దుర్యోధన యుద్ధంలో పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే దుర్యోధనుడు అన్నదమ్ములు కోల్పోయి భీముడికి భయపడి గంగమడుగులో దాక్కుంటాడు. గంగమడుగులో ఉన్న దుర్యోధనుడిని శ్రీకృష్ణ సహాయంతో బయటకు తీసుకువచ్చి భీముడు దుర్యోధనుని వధిస్తాడు. ఈ దుర్యోధన వధ తిలకించడానికి చుట్టుపక్కల గ్రామీణ ప్రజలు ఆయకట్టు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గజేంద్ర రెడ్డి, చిట్టి రెడ్డి, పద్మనాభరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్ వర్మ, లక్ష్మణ్ రెడ్డి, ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురం జలాశయ సందర్శన



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న థామస్

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండలంలోని కృష్ణాపురం జలాశయాన్ని జీడి నెల్లూరు ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ ఆదివారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో జైకాన్ నిధులు రూ.33 కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో ఎక్కడ అభివద్ధి చేశారని ఎద్దేవ చేశారు. ప్రాజెక్టులోని ఎడమ, కుడి కాలువలకు మరమ్మతులు చేపట్టి ఉంటే చివరి ఆయకట్టు వరకు రైతుకు నీళ్ల అంది ఉండేవని, దీంతో ప్రతి రైతు సస్య శ్యామలంగా పంటలు పండించే వారన్నారు. పర్యాటకులు జలాశయాన్ని వచ్చి చూసేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆరోపించారు. రాత్రుల సమయంలో డ్యామ్ వద్ద చిన్నపాటి ఇరిగేషన్లకు అధికారులు ఉండకపోవడం దారుణం అన్నారు. జలాశయం అభివద్ధిపై డాక్టర్ థామస్ సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శి జనార్దన్ రాజు, జిల్లా రైతు సంఘ అధ్యక్షులు నాగేశ్వరరాజు, జీడి నెల్లూరు ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, సీనియర్ నాయకుడు వాసుదేవ రెడ్డి, టిడిపి నాయకులు బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యువతకు 50 శాతం ప్రాధ్యానత: రాకేష్‌రెడ్డి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్

ప్రజాశక్తి-నగరి: భారతదేశంలోని యువతకు, మహిళలకు కాంగ్రెస్ కమిటీలో 50 శాతం ప్రాధ్యానత కల్పిస్తోందని కాంగ్రెస్ పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అల్లాపిచ్చి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నగరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్రంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని, ప్రైవేటీకరణ కాకుండా ఆపుతామని హామీ ఇచ్చారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తామని, రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు బిజెపికి తొత్తులుగా మారిపోయాయన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా బిజెపిని నిలదీసే పరిస్థితి లేదన్నారు. బిజెపి అంటే బాబు జగన్, పవన్ అని అన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు రూ. లక్ష కోట్లు అప్పు ఉంటే చంద్రబాబు నాయుడు పరిపాలనలో రూ.3 లక్షల కోట్లు దాటిందని, నేడు జగన్ పరిపాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు దాటిందన్నారు. ప్రజలు 2024 సంవత్సరంలో బిజెపి, ప్రాంతీయ పార్టీలను తరిమికొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ భానుమూర్తి, పీసీసీ మెంబర్లు నటరాజ, మొదలియార్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాబు, చిరంజీవి రెడ్డి, డీసీసీ సెక్రటరీ దేశయ్య, దేశప్పన్ పాల్గొన్నారు.

థామస్‌ను విమర్శించే అర్హత లేదు

ఎస్ఆర్ పురంలో..

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్‌ను విమర్శించే అర్హత తిప్పినాయుడు పల్లి వైసీపీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డికి లేదని టిడిపి మండల యువత కార్యదర్శి కొత్తపల్లి గురునాథం హెచ్చరించారు. ఆదివారం 49 కొత్తపల్లి మిట్ట దళిత యువకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గురునాథం మాట్లాడుతూ తిప్పినాయుడు పల్లి గ్రామానికి చెందిన రైతు గోపాల్ రెడ్డికి సంబంధించిన మామిడి చెట్లను నరికినట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌కు చెప్పడంతో రైతును పరామర్శించడానికి ఆయన వెళితే సర్పంచ్ టిడిపి నాయకుల కార్లుకు అడ్డంగా ట్రాక్టర్‌ను ఉంచి, దౌర్జన్యం, రౌడీయిజం చేసి హంగామా చేసిందే నువ్వే అని తెలిపారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ కార్యదర్శి డి. గుణశేఖర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సతీష్, టిడిపి యువ నాయకులు జీవన్ కుమార్, స్టాలిన్, చల్లరాస పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు టిడిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్‌ను ఎవరైనా దూషిస్తే వారి తాట తీస్తామని మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, మండల టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి చిదంబరం, టిడిపి క్లస్టర్ కన్వీనర్ శివప్రసాద్, పార్లమెంట్ టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు శాంతకుమార్‌లు ధ్వజమెత్తారు. ఆదివారం గంగాధరనెల్లూరు టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిప్పినాయుడుపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డికి ఆ గ్రామం ఏమైనా వారబ్బ రాసి ఇచ్చిన జాగీర్ కాదని, సర్పంచ్ ఇదే విధంగా వ్యవహరిస్తే నియోజకవర్గంలోని ఎస్సీలు అందరూ కలిసి వచ్చి ధర్నాలు, రాస్తా రోకోలతో ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు. సమావేశం లో ముక్కళత్తూరు మాజీ సర్పంచ్ జాన్, నేతలు మునస్వామి, రాజేంద్రన్, దాము, ఆర్ముగం పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వామిదాస్

నేడు నెల్లిమంద పాలేటమ్మ జాతర

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద గ్రామంలో వెలసిన పాలేటి అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం నిర్వహణకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. గతవారం ఒక వర్గం వారు జాతరను నిర్వహించగా ఈ ఆది, సోమ వారాలలో మరొక వర్గం వారు జాతర నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేశారు. సోమల, ఎగువపల్లి గ్రామాల నుండి విద్యుత్ దీపాల ద్వారా అలంకరించిన రంగురంగుల పల్లకీలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేయించారు. సోమవారం ఉదయం నుండి ప్రత్యేక పూజలు పొంగళ్ళు నిర్వహించి సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక గ్రామోత్సవాన్ని నిర్వహించను న్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి అపసతులు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు.

ముగిసిన మొహర్రం వేడుకలు



బైరెడ్డిపల్లి: పురవీధులలో ఊరేగుతున్న పీర్లు

ప్రజాశక్తి-సోమల: మొహర్రం పండుగ సందర్భంగా మండలంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం అందంగా అలంకరించిన పీర్లను యువకులు భుజాలపై మోస్తూ వీధులలో ఊరేగించారు. అనంతరం పీర్ల చావిడుల వద్ద అగ్ని గుండ ప్రవేశం నిర్వహించి రాత్రి అంతా జాగారం ఉన్నారు. కార్యక్రమాలను తిలకించడానికి హిందూ, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కందూరు, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి గ్రామాలలో అగ్నిగుండ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం పంచాయతీ పరిధిలో తరాలుగా ఆనవాయితీగా వస్తున్న పీర్ల పండుగ పురస్కరించుకొని ఐదు రోజులుగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం పీర్లను పూజించి పురవీధులలో తిప్పి ప్రజలకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా హజరత్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి మా పెద్దలు ఈ పండుగ నిర్వహిస్తున్నారని తెలిపారు.

వాహనాల తనిఖీ

వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ

ప్రజాశక్తి-గూడూరు: రెండో పట్టణ సీఐ వెంకటేశ్వరరావు కోర్టు సెంటర్‌లో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. నియమ నిబంధనలను అనుసరించి వాహనదారులు వాహనాలు నడిపితే చాలావరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

సోమల విద్యార్థికి కాంస్య పథకం

కాంస్య పతకాన్ని అందుకుంటున్న విద్యార్థి

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న మహమ్మద్ రియాన్ కర్నూలు జిల్లా గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయిలో రోప్ స్కిప్పింగ్ పోటీలలో, గ్రూప్ ఈవెంట్లో పాల్గొని కాంస్య పథకాన్ని సాధించినట్లు విద్యార్థి తండ్రి రియాజ్, మదనపల్లి, సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, కరుణ ఆదివారం తెలిపారు. దీంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ఆశా కార్యకర్తలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సదుం సమీపంలోని శ్రీవల్లి సమేత సుబ్రమణ్య స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం 18 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు మణికంఠ లియోన్ క్లబ్ సదుం వారి ఆధ్వర్యంలో దాత లీలావతి అందజేసిన అదనపు పౌష్టికాహారాన్ని సభ్యులు కుష్టు వ్యాధిగ్రస్తులకు అందజేశారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకారంలో నేత్రప్రదాత

ప్రజాశక్తి-నగరి: ఆడి మంగళవారం విశిష్ఠ పూజలను పురస్కరించుకొని టీఆర్ కండ్రిగలోని నేత్రప్రదాత దేశమ్మ దేవాలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక అలంకారం చేశారు. ఆడి పూజలను పురస్కరించుకొని ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అత్యధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న అమ్మవారి పాదుకల వద్ద పొంగళ్లు ఉంచి పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులను నియంత్రించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థం కళ్లలో చల్లుకున్నారు. ఆలయం వద్ద భక్తులు స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వేణుబాబు, ఈవో మునికృష్ణయ్య, ధర్మకర్తలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అలరించిన మహాభారత పారాయణం

మహాభారత పారాయణంలో కళాకారులు

ప్రజాశక్తి-నగరి: మునిసిపల్ పరిధిలోని చింతల పట్టెడలో ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే ద్రౌపతీ తిరునాళ్లలో భాగంగా ఆదివారం మహాభారత పారాయణం నిర్వహించారు. భాగవతారులు షకీల, కభాళీశ్వరన్ మహాభారత పారాయణం చేశారు. తిరునాళ్ల ముగిసే వరకు ఆలయం వద్ద మహాభారత పారాయణం జరుగుతుందని ఉత్సవ నిర్వాహకులు డాక్టర్ ఎంవి.నటరాజన్ తెలిపారు. ఏడాదికి ఒకసారి తిరునాళ్ల సందర్భంగా ద్రౌపదమ్మ ఆలయం వద్ద మహాభారత పారాయణం వింటే చేసిన పాపాలు నివృత్తి అవుతుందన్న నమ్మకం భక్తుల్లో ఉండటంతో పారాయణం వినడానికి ఆలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు.

టీడీపీ కార్యకర్తల మృతికి నివాళులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలంలోని టీడీపీ కార్యకర్తలు తత్నేరికి చెందిన దేవమణి, పాదిరేడు గ్రామానికి చెందిన కత్తి కల్పన, వెంగళరాజు కండ్రిగ గ్రామానికి చెందిన పుణ్యమూర్తి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ భౌతిక కాయాలను సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నాయకులు ధనుంజయనాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భవన నిర్మాణ నూతన కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న భవన నిర్మాణ కార్మికుల తిరుపతి జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: మన్నేముత్తేరిలో భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం జరిగింది. కె.సుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల తిరుపతి జిల్లా అధ్యక్షులు సుంకర అల్లెయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి చట్టరీత్యా వారికే చెందాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులను దారి మళ్లించిందన్నారు. ఏది ఏమైనా భవన నిర్మాణ కార్మికుల ఏడాదికి రూ..30 లను యూనియన్ సభ్యత్వం చెల్లించాలని..అలాగే సంక్షేమ పథకాలు పొందాలంటే పాత సభ్యులు కార్డు రెన్యువల్ చేసుకోవాలని, కొత్త కార్డుకు రేషను కార్డు, ఆధారు కార్డు, మూడు ఫోటోలతో లేబరు ఆఫీసుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సిఐటియు మండల కార్యదర్శి కె.లక్ష్మయ్య మాట్లాడారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా సుబ్బయ్య, ఉపాధ్యక్షుడిగా రఘురామయ్య, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా ప్రభాకర్, ఉప కార్యదర్శులుగా భాస్కర్, రమేష్, పెంచలయ్య, వేణు, రమేష్, చెంగయ్య, రమణయ్య, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల గౌరవ అధ్యక్షుడు ఎస్.సాంబశివయ్య, జిల్లా కమిటీ సభ్యులు వేణురెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తప్పుల్లేని ఓటర్‌లిస్టు తయారు చేసుకోవాలి

సమావేశంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: బీఎల్ఏలు చురుగ్గా పాల్గొని తప్పులు లేని ఓటర్ లిస్టు తయారు చేసుకోవాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని కేబీఆర్‌పురం గ్రామంలో బీఎల్ఏలు, టీడీపీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ అక్రమాలకు తావు లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, మాజీ పార్టీ అధ్యక్షుడు ఎస్ మోహన్ రాజు, వెంకటరమణ, సుధాకర్, హేమంత్, వెంకటరామయ్య, కరుణ యాదవ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా అరికట్టాలి

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మానవ అక్రమ రవాణాన్ని అరికట్టాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను నియంత్రించాల్సిన బాధ్యత సమాజంలోని అందరూ తీసుకోవాలని.. ముఖ్యంగా బాలికలు అప్రమత్తంగా ఉండాలని.. ఒంటరిగా తల్లిదండ్రులకు తెలియకుండా వెళ్లరాదన్నారు. కొందరు తల్లిదండ్రులే పిల్లలను విక్రయించడం బాధాకరమన్నారు. మానవ అక్రమ రవారాను చేసినా.. ప్రోత్సహించినా జైలు శిక్ష తప్పదన్నారు. ఎస్సీ సంక్షేమ అధికారి జయసుధ, బీసీ సంక్షేమ అధికారి భానుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యపు పవిత్రమ్మతోనే షాదీమహాల్ అభివృద్ధి

సమావేశంలో పాల్గొన్న వైసీపీ ముస్లిం మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి-రేణిగుంట : రేణిగుంట పట్టణంలోని షాదీమహల్ అభివద్ధి బియ్యపు పవిత్రమ్మతోనే సాధ్యమని వైసీపీ ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు షబీర్ అహ్మద్, ముస్లిం మైనార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ, పంచాయతీ వార్డు మెంబర్ ఇరానీ ఖాదర్ ఆనంద వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని శ్రీనివాస జూనియర్ కళాశాలలో వైసీపీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రసూల్ ఆధ్వర్యంలో సమావేశం ర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జ్ పవిత్రారెడ్డి పాల్గొన్నారు. షబీర్ అహ్మద్, ఇరానీ ఖాదర్ మాట్లాడుతూ రేణిగుంట పట్టణంలోని షాదీ మహల్ దుస్థితిని పవిత్రారెడ్డి దష్టికి తీసుకెళ్లారు. షాదీమహల్‌లో వెలుతురు లేక ఉక్క పోతతో పెళ్లిళ్ల నిర్వహించడం బాధాకరమని పేర్కొన్నారు. చుట్టూ ప్రహరీ లేకపోవడంతో జంతువులు షాదీమహల్ వద్దకు చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యపు పవిత్రారెడ్డి స్పందిస్తూ షాది మహల్ ఎంపీ నిధులతో స్లాబ్ వేయిస్తామని.. ముస్లిం మైనార్టీ నాయకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, అబ్దుల్ ఖదీర్, మండల కో ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా, గురవరాజుపల్లి నాయకులు రహీం, మెస్ బాబు, అమీర్ మొబైల్స్ అధినేత అమీర్, ఖుషి మొబైల్స్ అధినేత అహ్మద్, ఎంపీటీసీ సుందర మూర్తి, గిల్టు బాబు, వార్డు మెంబర్ ఇన్బానాథన్, రామ్మోహన్ ముస్లిం మైనార్టీ నాయకులు మహిళలు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.